క్లుప్తంగా

పౌష్టికాహార కిట్ల పంపిణీ



కిట్లు అందజేస్తున్న వైద్యాధికారులు

కూడేరు: ప్రధానమంత్రి క్షయ ముక్త్ భారత్ ద్వారా మండలంలోని క్షయ వ్యాధిగ్రస్తులకు అందించేందుకు పోషకాలతో కూడిన పౌష్టికాహార కిట్లు వచ్చాయి. శుక్రవారం కూడేరులోని పీహెచ్‌సీలో వైద్యాధికారులు ఆ కిట్లను క్షయ వ్యాధిగ్రస్తులకు పంపిణీ చేయాలని ఆశా వర్కర్లకు అందజేశారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధిగ్రస్తులు తొందరగా కోలుకుంటారని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో క్షయ విభాగం అధికారులు సునీర్‌షా బాషా, జాఫర్, సూపర్‌వైజర్ రవీంద్ర, ఎంఎల్‌హెచ్‌పీలు లోకేశ్వరి, మీనా, ఎల్‌టీ వేణుగోపాల్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఘనంగా సహకార సంఘం వారోత్సవాలు

బ్రహ్మసముద్రం: భైరవానితిప్ప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 70వ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండలకేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో సహకార సంఘం డైరెక్టర్ ఎంజీ సుమంగళమ్మ జెండా ఎగుర వేశారు. అనంతరం రైతులతో కలసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం సిబ్బంది ఈశ్వర్, ఖాతాదారులు, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్, పీడీ, పీఈటీ

కణేకల్లు: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని గురుకుల పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకటరాముడు, పీడీ తిరుపతయ్య, పీఈటీ రాజేష్ శుక్రవారం తెలిపారు. రెండు రోజుల క్రితం అనంతపురంలో జరిగిన అండర్-14 జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో మనీశ్వర్, గోవర్ధన్, రామక్రిష్ణ, హర్షవర్ధన్ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. అండర్-17 కబడ్డీ పోటీల్లో మనోజ్, యశ్వంత్ ప్రతిభ కనబరిచారన్నారు. అండర్-17 చెస్‌లో మణికంఠనాయుడు, అండర్-19 బాస్కెట్ బాల్‌లో వినయ్, అండర్-19 త్రోబాల్‌లో శశికుమార్, అండర్-19 అథ్లెటిక్స్‌లో ప్రవీణ్‌కుమార్, అజయ్, ప్రదీప్, అభిషేక్ విజయం సాధించారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు..



కె.కీర్తి

విడపనకల్లు: మండలంలోని కరకముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.కీర్తి జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు గురుసిద్దమూర్తి, పీఈటీ మంజునాథ్ శుక్రవారం తెలిపారు. విజయనగరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 67వ స్కూల్ గేమ్స్ యోగా పోటీల్లో ప్రతిభ కనపరిచిందన్నారు. ఈ నెల 22 నుంచి 25వ తేదీ వరకూ త్రిపురలో జరిగే జాతీయస్థాయి యోగా పోటీల్లో కీర్తి పాల్గొంటుందన్నారు. సర్పంచు రామాంజనరెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జున, నాయకులు పరంగి గోపాల్, రాముడురెడ్డి, జగదీష్‌రెడ్డి, తిమ్మారెడ్డి తదితరులు కీర్తిని అభినందించారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ



ఉరవకొండలోని దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏఓ శుభకర్

ఉరవకొండ: పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను శుక్రవారం ఏఓ శుభకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. రూ.70 వేలు విలువ చేసే మందదుకు సరైన పత్రాలు చూపించకపోవడంతో విక్రయాలు నిలిపివేయాలని దుకాణ యజమానులకు నోటీసులు అందించారు. ఏఓ మాట్లాడుతూ న్యూరైతు డిపో, అయాన్ హనుమాన్ అగ్రో ఏజెన్సీస్, స్టీం ఎరువుల దుకాణాలను తనిఖీ చేశామన్నారు. ఎరువుల స్టాక్ వివరాలు, వాటి ధరలు నోటీసు బోర్డులో ఉంచాలని సూచించామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఎమ్మార్పీకే విక్రయించాలి

విడపనకల్లు: ఎరువులు, మందులు ఎమ్మార్పీకే రైతులకు విక్రయించాలని ఏఓ పెన్నయ్య ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పాలికి, హంచనహాల్, గడేకల్లు గ్రామాలోల్ని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. స్టాకు రికార్డులు పరిశీలించారు. ఎరువుల, మందులు ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీఈఓలు పాల్గొన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం

- 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



రాయదుర్గంటౌన్: సచివాలయంలో సంక్షేమ బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



ఉరవకొండ: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

రాయదుర్గంటౌన్/గుమ్మఘట్ట: సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికీ లబ్ధి చేకూర్చిన సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని వచ్చే 2024 ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జగన్ కావాలో...మాటిచ్చి మోసం, దగా చేసే అపద్ధాల చంద్రబాబు కావాలో ఆలోచించుకోవాలన్నారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని 6వ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని కాపు ప్రారంభించారు. ముందుగా సచివాలయంలో అభివృద్ధి, సంక్షేమ బోర్డును ప్రారంభించారు అనంతరం సచివాలయ సమీపంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రడ్డి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇల్లూరి శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు శ్రీనివాసయాదవ్, వలిబాషా, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, 10వ వార్డు ఇన్‌చార్జ్ ఏటూరి మహేష్, కౌన్సిలర్లతో కలసి ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. విప్ మాట్లాడుతూ 2014 టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసిన జగనన్న అధికారంలోకి వచ్చిన తక్షణం నుంచే సంక్షేమ పథకాలు అమలు చేసి పేదలకు అండగా నిలిచారన్నారు. అమ్మ ఒడి, చేయూత, విద్యా దీవెన, పేదలందరికీ ఇళ్లు, ఆసరా, నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల్లో రూపురేఖలు, మెరుగైన వైద్యం ఇలా అనేక సంక్షేమ పథకాలతో ఆదుకుంటున్నారన్నారు. మరోవైపు భవిష్యత్తుకు గ్యారెంటీ..బాబు ష్యూరిటీతో కాలవ శ్రీనివాసులు సిగ్గు లేకుండా తిరుగుతున్నారన్నారు. గత టీడీపీ హయాంలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదో ప్రజలకు చెప్పే ధైర్యం లేక మాయమాటలతో మోసం చేస్తున్నట్లు దుయ్యబట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్టీ సిద్ధప్ప, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కౌన్సిలర్లు శారదమ్మ, గౌని లావణ్య, పొరాళ్ల గోవిందరాజులు, డిష్ గోవిందు, ఫకృద్దీన్, శ్రీనివాసరెడ్డి, బండి అజయ్, కో ఆప్షన్ సభ్యుడు నజీర్, సచివాలయాల కన్వీనర్ బుజ్జి, వార్డు ఇన్‌చార్జులు పొరాళ్ల శివకుమార్, నిజాముద్దీన్, బషీర్ అహ్మద్, శ్రీరామిరెడ్డి, వైజాగ్ రిబ్కా, రవి, తిమ్మరాజు, కృష్ణమూర్తి, ఓబ, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు 99 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే

ఉరవకొండ: 99 శాతం ఎన్నికల హామీలు నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కే దక్కుతుందని మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని సచివాలయం-4 పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సచివాలయ ఇన్‌చార్జ్ పచ్చి రవి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే గవిమఠం సమీపంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తొగటవీర క్షత్రియ కల్యాణ మండపంలో భారీ సభ నిర్వహించారు. పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు గత టీడీపీ హయంలో చంద్రబాబు పాలనను ప్రస్తుత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలనకు ఉన్న తేడా గమనించాలన్నారు. హామీలను అమలు చేయకుండా తుంగలో తొక్కే వ్యక్తి చంద్రబాబు అని, హామీలన్నీ నేరవేర్చే తత్వం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అని తెలిపారు. ఒక్క సచివాలయం-4 పరిధిలోనే రూ.50.74 కోట్ల లబ్ధి ప్రజలకు చేకూరిందన్నారు. కార్యక్రమంలో ఉరవకొండ, విడపనకల్లు ఎంపీపీలు నరసింహులు, పుష్పావతి, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలితమ్మ, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, బవవరాజు, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ మీరంబాషా, సచివాలయ ఇన్‌చార్జ్‌లు ఎంపీటీసీ కురుబ లక్ష్మీదేవి, బ్యాళ్ల ప్రసాద్, నిమ్మల వెంకటరమణ, బండారు వేమన్న, కురుబ ప్రకాష్, కమ్మటి రామాంజినేయులు, ఎరికల శేఖర్, చిన్నభీమా, పామిడిసలీం, వడ్లషేక్షావలి, బళ్లారి ఆసీస్ తదితరులు పాల్గొన్నారు.

'గడప గడప'తో సమస్యల పరిష్కారం



కొనకొండ్లలో సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వ

ఉరవకొండ: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైఎస్సార్‌సీపీ ఉరవకొండ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం వజ్రకరూరు మండలంలోని కొనకొండ్ల గ్రామ సచివాలయం-2 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. మారెమ్మ ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు బుక్‌లెట్ అందించి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? ఇంకా ఎమైనా సమస్యలు ఉన్నాయా? అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ పాలన సాగిస్తున్నారన్నారు. మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రమావత్ దేవి, వైస్ ఎంపీపీ సుంకమ్మ, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ సుశీలమ్మ, పార్టీ మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఉస్మాన్, నాయకులు వెంకట్‌రెడ్డి, దాసరి గోవిందు, చాకలి సంజప్ప, రంగనాథ్‌యాదవ్, చైతన్యకుమార్, వడ్డే లింగరాజు, వాల్మీకి గోవిందు, లింగరాజు, రంగనాథ్, శివశంకర, మండల నాయకులు రాకెట్ల బాబు, కిష్టప్ప, చంద్రనాయక్, రమేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

'బాబు'కే లేదు గ్యారంటీ .. ప్రజలకేది ష్యూరిటీ!



మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం: స్కీముల్లో స్కామ్‌లకు పాల్పడి పలు కేసుల్లో అడ్డంగా దొరికిన దొంగ టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అని.. ఆయన భవిష్యత్తుకే గ్యారెంటీ లేనప్పుడు, ప్రజలకు ష్యూరిటీ ఎలా ఇస్తాడని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబు దొంగ అయితే ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు గజ దొంగలా వ్యవహరిస్తున్నాడని ఘాటుగా విమర్శించారు. శుక్రవారం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఏపీ హౌసింగ్ డైరెక్టర్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, డి హీరేహాళ్ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, వైఎస్సార్‌సీపీ శివారెడ్డితో కలసి విప్ విలేకరుల సమావేశం నిర్వహించారు. విప్ మాట్లాడుతూ మాటపై నిలవలేని ఈ లఫంగులు ప్రజలకు ఏం ష్యూరిటీ ఇస్తారు.. ఏం భవిష్యత్తు ఇస్తారో చెప్పాలని నిలదీశారు. 2014 ఎన్నికల్లో మీరిచ్చిన 610 తప్పుడు హామీల్లో ఎన్ని నెరవేర్చారో చూపాలని సవాల్ చేశారు. తాజాగా ఎన్నికలు దగ్గరపడే కొద్దీ మహిళలకు మహాశక్తి పథకం అంటారా..? 2014 మేనిఫెస్టోలో బేషరతుగా డ్వాకా సంఘాల రుణమాఫీ అన్నారు. అధికారంలోకి వచ్చాక నిండా ముంచిదెవరో ఈ మురికి కాలువ అక్క,చెల్లెమ్మలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజల్లోకెళ్లి గ్యారంటీ, ష్యూరిటీ అంటూ టీడీపీ నాయకులు వస్తే ముఖాన ఉమ్మి పంపాలన్నారు. హామీలపై ప్రజలు నిలదీస్తారనే భయంతో వెబ్‌సైట్ నుంచి మేనిఫెస్టోను తొలగించారని విరుచుకుపడ్డారు.

కాలవ సవాల్‌కు కాపు ప్రతి సవాల్

టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసులు కోరుకున్నట్టే రాయదుర్గం పరిసరాలోని ప్రతి లే అవుట్‌పై విచారణ జరిపించేలా కలెక్టర్‌కు తాను కూడా లెటర్ పంపినట్టు విప్ కాపు అన్నారు. కాలవ లెటర్ రాస్తూ చేసిన సవాల్‌ను కాపు ప్రతిసవాల్‌గా స్వీకరించారు. కలెక్టర్‌తో పాటు కాలవ వాట్సాప్‌కు ఆ లెటర్ కాపీని విలేకరుల సమక్షంలోనే పంపించారు. ఈ మురికి కాలవ మంత్రిగా ఉండే సమయంలో పట్టణ పరిసరాల్లో ఉండే విలువైన డీ-పట్టా భూములను విక్రయించాన్నారు. రిటైర్డ్ తహసీల్దార్లు, మృతి చెందిన అధికారుల పేర్లతో సంతకాలు చేసి టీడీపీ నాయకులు వందల కొద్దీ బోగస్ పట్టాలు సిద్ధం చేశారన్నారు. వాటిని అమాయక ప్రజలకు రూ.30 వేల నుంచి రూ.40 వేలకు అమ్ముకున్న దౌర్భాగ్యులు ఈ టీడీపీ దొంగలని విరుచుకుపడ్డారు. ఇందులో కాలవకు వాటాలు ఇచ్చారన్నారు. రాజకీయ స్వార్థం కోసం వాల్మీకులను ఎదగనీకుండా కాలవ అణగదొక్కుతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో కాలవను చిత్తుగా ఓడించి అనంతపురానికి రిటర్న్ పంపేలా గిఫ్ట్ ఇద్వామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ వలీబాషా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మేకల శ్రీనివాసులు, కో-ఆప్షన్ సభ్యుడు దిలవర్‌బాష, పార్టీ ముఖ్య నాయకుడు బోర్‌వెల్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మహిళా బ్యాంకుతో ఆర్థికాభివృద్ధి



మహిళా బ్యాంకును ప్రారంభిస్తున్న విశాలా ఫెర్రర్

కూడేరు: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ఉద్దేశ్యంతోనే మహిళా బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు ఆర్డీటీ మహిళా విభాగం డైరెక్టర్ విశాల్ ఫెర్రర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో 'విశాల్ ఫెర్రర్ మహిళా పరస్పర సహాయ సహకార పొదుపు బ్యాంక్'ను ఆమె ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఒక్కో సభ్యురాలు రూ.500 డిపాజిట్ చెల్లించి వాటాదారులుగా చేరాలన్నారు. ఆ మొత్తం నుంచి తిరిగి సభ్యులకు రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. వడ్డీ రూపంలో వచ్చే డబ్బును డిపాజిట్ మొత్తంలోకి కలిపి సభ్యులంతా వాటాగా పొందవచ్చన్నారు. తద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వీలుంటుందన్నారు. రుణాలు తీసుకున్న మహిళలు సక్రమంగా చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్ రమణమ్మ, ఆర్డీటీ రీజనల్ డైరెక్టర్ క్రిష్టారెడ్డి, ఏటీఎల్ రామాంజనేయులు, సీఓలు సిద్దప్ప, మధు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం

కళ్యాణదుర్గం: స్థానిక విద్యానగర్‌లో ఉన్న అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం ప్రారంభమైంది. అయ్యప్ప మాలధారులకు రోజూ మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నదానం చేస్తున్నట్లు గురుస్వామి వెంకటేశులు తెలిపారు. అంతకుముందు అయ్యప్పస్వామిని అలంకరించి పూజలు నిర్వహించారు.

ఎంపీపీకి సన్మానం

విడపనకల్లు: ఉరవకొండ ఎంపీపీ బోయ నరసింహులును విడపనకల్లు ఎంపీపీ కరణం పుష్పావతి, జెడ్పీ మాజీ సభ్యుడు తిప్పయ్య, నాయకులు కరణం భీంరెడ్డి, ఎంపీటీసీ ఓబుశేసు,గడేకల్లు సర్పంచు ఉమాశంకర్ శుక్రవారం సత్కరించారు. నూతనంగా ఎంపీపీ పదవి చేట్టిన ఆయనకు విడపనకల్లు వైఎస్సార్‌సీపీ నాయకులు, ఆమిద్యాల పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ తేజోనాథ్, హంపయ్య, హేమంత్ మాజీ ఎంపీటీసీ ప్రసాదు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

పాలస్తీనాను దేశంగా ప్రకటించాలి

కళ్యాణదుర్గం: జెరూసలేంతో పాటు పాలస్తీనాను దేశంగా ప్రకటించాలని ఇన్సాఫ్ రాష్ట్ర కార్యదర్శి జాఫర్ అన్నారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తూ శుక్రవారం స్థానిక ఉలేమాలు, ముతవల్లీలు, మౌలానాలు, ముస్లింలు ర్యాలీ చేపట్టారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, మైనార్టీ నాయకులు షేక్షావలి, షామీర్, ఇబ్రహీం, వైఎస్సార్‌సీపీ నాయకుడు బిక్కి హరి, గిరిజన సంఘం నాయకులు వైఎల్ రామాంజనేయులు, సీపీఐ నాయకులు నాగార్జున, గౌస్‌పీరా ఓంకార్, నాగరాజునాయక్, బుడేన్‌సాబ్, ఏఐఎస్ఎఫ్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

కురుబల గుడికట్ల సంబరాలకు తరలిరండి

బెళుగుప్ప: జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం నిర్వహించే గుడికట్ల సంబరాల కార్యక్రమానికి కురుబలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు కరుణాకర్, జిల్లా కార్యదర్శి మహేష్ కోరాన్నారు. శుక్రవారం గుడికట్ల సంబరాల పోస్టర్లను దుద్దేకుంట గ్రామంలోని కనకదాస విగ్రహం వద్ద సంఘం సభ్యులతో కలసి వారు ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని హనిమరెడ్డిపల్లి, బెళుగుప్ప, ఆవులెన్న, తగ్గుపర్తి, బూదివర్తి, గంగవరం, కాలువపల్లి తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో సంఘం మండల గౌరవాధ్యక్షులు మల్లికార్జున, ఉపాధ్యక్షులు రాజగోపాల్, గాలి బ్రహ్మయ్య, గోపాల్, కార్యవర్గ సభ్యులు జయశంకర్, ఎర్రిస్వామి పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవన స్థలానికి హద్దులు చూపాలి

కళ్యాణదుర్గం: అంబేడ్కర్ భవన స్థలానికి హద్దులు చూపాలని దళిత, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం హద్దుల విషయంపై సర్వేయర్ వెంకటేశులు, రెవెన్యూ సిబ్బంది, పోలీసులతో కలసి సదరు వివాదస్పద స్థలంలోకి వెళ్లారు. దళిత, గిరిజన సంఘాల నాయకులు ఆర్‌కే రాజు, తిప్పేస్వామి నాయక్, గురుమూర్తి, రాజు, కొల్లాపురి తదితరులు గతంలో చూపిన కొలతల మేరకు హద్దులు చూపాలని పట్టుబట్టారు. అంబేడ్కర్ భవనానికి కేటాయించిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారన్నారు. రెవెన్యూ అధికారులు సైతం ఆక్రమణదారులకు వత్తాసు పలికారని ఆరోపించారు. ఈ మేరకు ఆర్డీఓ కార్యాలయ ఏఓ సూర్యప్రతాప్, డీటీ నాగరాజును కలిసి విన్నవించారు.

'ఆడుదాం ఆంధ్ర' విజయవంతం చేయండి



కళ్యాణదుర్గం: మాట్లాడుతున్న డీఎల్‌డీఓ శంకర్

కళ్యాణదుర్గం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఆడుదాం...ఆంధ్ర' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీఎల్‌డీఓ శంకర్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు, సచివాలయాల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసెంబర్ 5 నుంచి జనవరి 5వ తేదీ వరకూ క్రీడలను నిర్వహించాలన్నారు. గ్రామస్థాయి సచివాలయ స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి పోటీలు జరుగుతాయన్నారు. బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్ పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ బాలాజీ, ఎంఈఓ-2 బాబు, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చల్లా కిరణ్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం: ఆడుదాం ఆంధ్ర క్రీడలను విజయవంతం చేయాలని ఎంఈఓలు ఓబుళపతి, క్రిష్టానాయక్ సూచించారు. శుక్రవారం బ్రహ్మసముద్రం మండలం కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని పీఈటీలు, పీడీలతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ క్రికెట్, కబడ్డీ , వాలీబాల్, ఖోఖో, షటిల్ క్రీడలకు సంబంధించి గ్రామ సచివాలయంలో డిసెంబర్ 5 లోపు పేరు నమోదు చేసుకోవాన్నారు.

బాల్యవివాహాలు చేయడం నేరం

ఉరవకొండ: బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఇందుకు బాల్యవివాహ నిషేధ చట్టం -2006 ప్రకారం జైలుకు వెళ్లాల్సి ఉంటుందని జిల్లా బాలల పరిరక్షణ సమితి అధికారి (డీసీపీఓ) వెంకటేశ్వరి తెలిపారు. శుక్రవారం ఉరవకొండ కేజీబీవీ పాఠశాలలో బాలల హక్కుల వారోత్సవాలు, దత్తత మాసాన్ని పురస్కరించుకుని అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి మండల విద్యాశాఖ అధికారి ఈశ్వరప్ప, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, కేజీబీవీ ఎస్‌ఓ ధనలక్ష్మి హాజరయ్యారు. ఈసందర్భంగా డీసీపీఓ మాట్లాడుతూ పిల్లల రక్షణ కోసం ఉన్న హక్కులు, చట్టాల గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. అలాగే గుడ్‌టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు అనంతరం బాల్య వివాహ నిరోధక చట్టం పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజమ్మ, మహిళా పోలీసులు అనిత, సునంత, హెల్త్ ప్రొవైడర్ సాజీదా తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ వేగవంతం చేయండి



మాట్లాడుతున్న ఆర్డీఓ రాణి సుష్మిత

రాయదుర్గం: పట్టణ సమీపాన అనంతపురం ప్రధాన రహదారి నుంచి కణేకల్లు రోడ్డు గౌడ లేఔట్ మీదుగా బళ్లారి రోడ్డును అనుసంధానం చేసే బైపాస్ రోడ్డు నిర్మాణానికి అవసరమయ్యే భూసేకరణ వేగవంతంగా పూర్తిచేయాలని కళ్యాణదుర్గం ఆర్డీఓ రాణి సుష్మిత ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో ఆర్‌అండ్‌బీ డీఈ రవిశంఖర్, మున్సిపల్ డీఈ, డీటీలు సూర్యనారాయణ, సురేష్ తదితరులతో ఆర్డీఓ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ఏర్పాటు మ్యాప్, దానికి అవసరమయ్యే భూములను రోడ్లు, భవనాల శాఖ డీఈ ఆర్డీఓ కు మ్యాప్ ద్వారా వివరించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడారు. 28 ఎకరాలు భూసేకరణ చేపట్టాల్సి ఉండగా, ప్రస్తుతం అందుబాటులో ఉన్న రూ.7.70 కోట్లతో 8.57 ఎకరాలు పూర్తి చేయొచ్చన్నారు. అనంతరం భూసేకరణ చేపట్టే పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారం రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తిచేసేలా కృషి చేయాలన్నారు.

మల్లేశ్వరస్వామిని దర్శించుకున్న ఆర్డీఓ

కంబదూరు: మండల కేంద్రంలోని పురాతన మల్లేశ్వరస్వామి ఆలయాన్ని శుక్రవారం ఆర్డీఓ రాణి సుష్మిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అలాగే స్థానిక హైస్కూల్, భీములకుంట రహదారిలోని జగనన్న లేవుట్‌లో జగనన్న ఇంటి స్థలాలను పరిశీలించారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ నయాజ్ అహ్మద్, డిప్యూటీ తహసీల్దార్ నారాయణస్వామి, వీఆర్వో సంజీవ్‌కుమార్ ఉన్నారు.

'నీ మనుగడ కోసం మాపై నిందలా?'

రాయదుర్గం రూరల్: నీ అవినీతి అక్రమాలు భరించలేక గత ఎన్నికల్లో రాయదుర్గం ప్రజలు నిన్ను ఓటుతో చావుదెబ్బ కొట్టారు. తిరిగి ఎన్నికలు సమీపిస్తుండడంతో నీ మనుగడ కోసం ప్రజలను పెడదోవ పట్టించేలా మాపై పసలేని ఆరోపణలు చేయడం తగదని వైఎస్సార్‌సీపీ నాయకుడు బోర్‌వెల్ నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన రేకులకుంట శివారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ భీమన్న, ఎంపీటీసీ అరుణ్ , సర్పంచ్‌లు వెంకటేశులు, విశ్వనాథ్‌రెడ్డితో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 74 ఉడేగోళం వద్ద నున్న వైఎస్సార్ సర్కిల్ వద్ద సర్వే నెంబర్ 77లో 5.30 ఎకరాల ప్రభుత్వ భూమిలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాత్రికేయులకు ఇంటి స్థలాలు ఇచ్చారన్నారు. అందులో మిగిలిన భూమిలో ఆయన జ్ఞాపకార్థంగా మెమోరియల్ భవన నిర్మాణం చేపట్టాలని గురువారం భూమి పూజ చేశామన్నారు. ఆ స్థలం నీ జాగీరన్నట్లు పచ్చ చెంచాగాళ్లతో కలిసి కుట్రలకు పాల్పడి నాపై ఆరోపణలు చేస్తావా? ఖబడ్దార్ కాలవ.. నోరు అదుపులో పెట్టుకో అంటూ హెచ్చరించారు. ఎదుటి వారిని విమర్శించే ముందు నీ తప్పులు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణ నాయక్, మెచ్చిరి చంద్రశేఖర్ రెడ్డి, హనుమంతరాయుడు, మలకాపురం నాగరాజు, గోపాల్, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతో అన్ని వర్గాలకు న్యాయం

కళ్యాణదుర్గం: వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ నాయకులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మారెంపల్లి సచివాలయం-5 పరిధిలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, సచివాలయ కన్వీనర్ ఉమేష్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు అఫ్జల్, మండల మాజీ కన్వీనర్ తిరుమల వెంకటేశులు, వక్ఫ్ బోర్డు సభ్యుడు షేక్షావలి, మార్కెట్ యార్డు మాజీ చైర్ పర్సన్ బిక్కి నాగలక్ష్మి, మెప్మా పట్టణ అధ్యక్షురాలు హేమ, బిక్కి హరి, హబీబ్, ఆటో అంజి పాల్గొన్నారు.

కణేకల్లు: మండలంలోని సొల్లాపురం గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్ రెడ్డి, ఎంపీపీ సంధ్య, జెడ్పీ మాజీ సభ్యుడు పాటిల్ నాగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, పట్టణ కన్వీనర్ టి.కేశవరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, సర్పంచు భాస్కర్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు జి.గోపాల్‌రెడ్డి, సోంశేఖర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాయదుర్గం రూరల్: మండలంలోని మెచ్చిరి గ్రామంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్ర రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, మండల కన్వీనర్ మల్లికార్జున , సర్పంచ్ ఊలెమ్మ , ఎంపీడీఓ కొండయ్య శుక్రవారం సచివాలయంలో సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్ మురహరి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మహేష్ , నాగరాజు, ఆంజనేయ, ఉలితప్ప, ఓంకార్ , భోయ శివణ్ణ, మాల గోవిందప్ప, వీరాపురం మహేష్ , ఆంజనేయులు, మల్లాపురం చంద్రశేఖర్‌రెడ్డి , దొణప్పరెడ్డి, ఊలెప్పరెడ్డి, హెచ్.నాగరాజు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని గొల్లపల్లిలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌని అనంతమ్మ, పార్టీ మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి ఈఓఆర్డీ సురేశ్‌బాబు, అగ్రిబోర్డు కమిటీ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, సర్పంచులు రమేష్, అనిల్, రాజేష్, ఎంపీటీసీలు నాగలక్ష్మి, గోవిందు, ఈరన్న, వైస్ సర్పంచ్ పాలక్క, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కార్యదర్శి బీటీపీ గోవిందు, పీఏసీఎస్ అధ్యక్షుడు గెజ్జిని రామప్ప, మాజీ అధ్యక్షుడు జరుకుల గురువయ్య, నాయకులు బంగారు అంజినేయులు, నల్లక్కి తిప్పే రుద్ర, నల్లక్కి పురుషోత్తం, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

ఆరోపణలతోనే విచారణకు పిలిచాం

గుంతకల్లు: ఉరవకొండ సర్కిల్ పోలీసుస్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనం దొంగతనం కేసులో ఆరోపణలు రావడంతో యువకులను స్టేషన్ పిలిచించామే తప్ప వారిపై ఎలాంటి ఉద్దేశం లేదని అడిషనల్ ఎస్పీ రామిరెడ్డి విజయ్‌భాస్కర్‌రెడ్డి అన్నారు. మోటర్ సైకిల్ దొంగతనం కేసులో అనుమానితులుగా గుంతకల్లుకు చెందిన ముగ్గురు యువకులను ఉరవకొండ పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి చితిక బాదిన విషయమై జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు విచారణ నిమిత్తం అడిషనల్ ఎస్పీ విజయ్‌భాస్కర్‌రెడ్డి గుంతకల్లుకు విచ్చేశారు. విచారణ అనంతరం డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ నరసింగప్పతో కలసి ఆయన మాట్లాడారు ఉరవకొండ సర్కిల్ పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాల కేసులు చాలా నమోదయ్యాయన్నారు. ఈ నేపథ్యంలోనే గుంతకల్లులో మహేష్ అనే వ్యక్తి నడుపుతున్న సర్వీస్ సెంటర్‌లో కూడా బైక్ దొంగతనం జరిగిందన్నారు. అక్కడి సీసీ ఫుటేజ్ పరిశీలించగా భాగ్యనగర్‌కు చెందిన ఖాజవలిగా మహేష్ గుర్తించడంతో అతన్ని విచారణ నిమిత్తం తీసుకెళ్లినట్లు చెప్పారు. విచారణలో ఖాజావలి మరో ఇద్దరు చైతన్య, కిరణ్ బాబు పేర్లు చెప్పడంతో వారిని సీఐ విచారణ నిమిత్తం పిలిచారన్నారు. చైతన్య, కిరణ్‌బాబు ఈ దొంగతనానికి తమకు సంబంధం లేదని చెప్పడంతో వారిని తిరిగి తల్లిదండ్రులకు అప్పగించామన్నారు. అయితే సీసీ ఫుటేజ్‌లో ఆధారంగా తమపై కేసు పెడతారని భయంతో వారు అస్పత్రిలో చేరినట్లు భావిస్తున్నామన్నారు.

కానిస్టేబుల్‌పై కేసు

తమ పిల్లలను చితకబాదిన కానిస్టేబుల్ జాఫర్‌పై చర్యలు తీసుకోవాలని యువకుల తల్లిదండ్రుల ఫిర్యాదు చేశారని అడిషనల్ ఎస్పీ ఆర్.విజయ్‌భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు కానిస్టేబుల్ జాఫర్‌పై కేసు నమోదు చేశామన్నారు.

ఉన్నత సమాజానికి 'విలువల బడులు'

కుందుర్పి: ఉన్నత సమాజ నిర్మాణానికి విలువల బడులు పునాది వంటివని భారత వికాస సంఘం జాతీయ కన్వీనర్ మాధవరెడ్డి అన్నారు. కుందుర్పితోపాటు బెస్తరపల్లి, మహంతపురం గ్రామాల్లోని విలువల బడుల్లో ఎస్కే చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు లెనిన్ బాబు ఆధ్వర్యంలో బాలోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఎస్కే చారిటబుల్ ట్రస్ కో-ఆర్డినేటర్ లక్ష్మణ మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.